W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

1-6-2025





**ఘనంగా తాతా మధు పుట్టినరోజు వేడుకలు**

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘనంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తాతా మధు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు , కార్యఖర్తలు కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు.

# సమ సమాజం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- భూ భారతిని ప్రజల్లోకి తెచ్చాం
- పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు
- ప్రజా ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం
- 6.70 లక్షల ఎకరాలను 12,500 కోట్లు ఖర్చు చేసి సాగులోకి తీసుకువస్తాం.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, మహా



టిఆర్ఎస్ పాలనలో సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఆదివాసీ నాయకులకు శిక్షణ శిబిరంలో ఆయన ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గిరిజనులకు సబ్ ప్లాన్ కింద 17,169 కోట్లు ఖర్చు చేస్తున్నాం, గతంలో మిగిలిన 1,296 కోట్ల నిధులను క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని తెలిపారు. సబ్ ప్లాన్ ద్వారా పథకాలకు నిధులు కేటాయిస్తున్న విషయాన్ని ఇంటింటికి తీసుకువెళ్లాలని శిక్షణకు హాజరైన నాయకులను కోరారు.




# గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తాం

## మంత్రి పొంగులేటి

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఇందిరాగాంధీ హయాం లో సుమారు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను గిరిజనులకు పంపిణీ చేశారని, ఆ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు పక్కదోవ పట్టించారని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతన విధానాలతో స్కీంలను ప్రవేశపెడుతుందని తెలిపారు.



# జీళ్ళచెరువు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంకు పోటెత్తిన భక్తజనం

## భారీగా తరలివచ్చిన భక్తులు..

తెలంగాణ రాష్ట్రంలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం జీళ్ళచెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు శనివారం భక్తులు పోటెత్తారు. పాఠశాలలకు సెలవు ఉండటంతో పాటు వ్యవసాయ పనులు పూర్తిగా అయిపోయిన నేపథ్యంలో మూడు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో దేవాలయంకు వచ్చారు.

FOLLOW: @ANNTELUGU
1-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తాం

## ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో మంత్రి పొంగులేటి

### సమావేశానికి హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్




**పాల్వంచ, మే31, మహా:** గిరిజన అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కిన్నెరసాని లోని ఎస్టి గురుకులంలో శనివారం నిర్వహించిన తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్త సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఇందిరా గాంధీ హయాంలో సుమారు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను గిరిజనులకు పంపిణీ చేశారని, ఆ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు పక్కదోవ పట్టించారని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతన విధానాలతో స్కీంలను ప్రవేశపెడుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకు విలువైన భూములను కాపాడేందుకు ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.

### కిన్నెరసానిలో ప్రారంభమైన ఆదివాసీ శిక్షణ కార్యక్రమం

**పాల్వంచ:** మండలంలోని కిన్నెరసాని వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఆదివాసీ శిక్షణ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. పార్టీ ప్రతినిధులతో అంతర్గత సమావేశం మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగనుంది. ఎంపీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



### శ్రమదానం చేసిన మంత్రి పొంగులేటి..

**పాల్వంచ:** మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారా వుపేట ఎమ్మెల్యే జారె ఆదినారా యణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయకు పోటెత్తిన భక్తజనం

### భారీగా తరలివచ్చిన భక్తులు..



**కూసుమంచి, మే31, మహా:** తెలంగాణ రాష్ట్రంలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం జీళ్ళచెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు శనివారం భక్తులు పోటెత్తారు.. పాఠశాలలకు సెలవు ఉండటంతో పాటు వ్యవసాయ పనులు పూర్తిగా అయిపోయిన నేపథ్యంలో మూడు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో దేవాలయంకు వచ్చారు. శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు. తమ మొక్కులు తీర్చుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి రావడంతో దేవాలయం ప్రాంగణం మొత్తం భక్తజనంతో నిండిపోయింది. ఆలయ ఆవరణం కిటకిటలాడింది. ఎండాకాలం కావడంతో దేవదాయ శాఖ, పాలక మండలి ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. తాగునీటి సౌకర్యంతో పాటు ప్రసారాలను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



## పెరికసింగారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జూకూరి



**కూసుమంచి, మే 31, మహా:** కూసుమంచి మండలంలోని పెరికసింగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శనివారం మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు శంఖుస్థాపన చేశారు. కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచనతో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి సుస్మిత, ఇందిరమ్మ ఇళ్ల హౌసింగ్ ఏఈ రవికుమార్ తో కలిపి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ తిప్పని సరోజన, గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క ఇంద్రసేనారెడ్డి, గ్రామ అధ్యక్షులు షేక్ హుస్సేన్,మాజీ సర్పంచ్ చాట్ల పరు శురాం, కందునూరు ఏడుకొండలు, పెద్దవీటి శ్రీనివాస్ రెడ్డి, వాసంశెట్టి మోహన్ రావు, కుంచాల గోవర్ధన్, సీరంశెట్టి శ్రీనివాస్, సంద్ర ఉపేందర్, సంద్ర పుల్లయ్య, కందునూరి లక్ష్మీనారాయణ, ఈర్ల నరేష్, లక్ష్మారెడ్డి, కందునూరి మల్లేష్ రావు, దాసరి రాములు, శంకర్, కొండల్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శీనన్న అభిమానులు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఘనంగా తాతా మధు పుట్టినరోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



**ఖమ్మం, మే 31, మహా:** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘనంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తాతా మధు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు , కార్యఖర్తలు కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా నాయకులు ఉప్పల వెంకటరమణ, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఇంటూరి శేఖర్, వేముల వీరయ్య, బిచ్చాల తిరుమలరావు, మహమ్మద్ రసూల్ (రఫీ), సామినేని హరిప్రసాద్, వర ప్రసాద్, ఉద్యమకారులు దోకుపర్తి సుబ్బారావు, మహమ్మద్ ఆసిఫ్ అహ్మద్, బురాన్, మారియా కుమారి, వీరబాబు, నాయకులు నున్నా శ్రీనివాస్ రావు, శీలంశెట్టి వీరభద్రం, బలుసు మురళి కృష్ణ, మరికంటి రేణు బాబు, చావా శ్రీనివాస్, దొండేటి అశ్వినీ కుమార్, చుంచు విజయ్ కుమార్, సద్దాం షేక్, మద్దెల విజయ్ కుమార్, షారుక్, మోరం పాపా రావు, ఇతర నాయకులు హాజరై కేక్ కటింగ్ నిర్వహించారు. కేక్ కటింగ్ నిర్వహిస్తున్న సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో అమెరికా పర్యటనలో ఉన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తో వీడియో కాల్ లో మాట్లాడి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి తమ ఆనందాన్ని పంచుకున్న నాయకులు, కార్యకర్తలు...బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలిచే జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ.. తాతా మధుసూదన్ జిందాబాద్ అంటూ నినాదాలను చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలతో మోసం చేయొద్దు

## కూసుమంచి ఎస్ఐ నాగరాజు

**కూసుమంచి, మే 31, మహా:** నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేయొద్దని, తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారని కూసుమంచి ఎస్ఐ నాగరాజు అన్నారు. కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో విత్తన వ్యాపారులతో కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఎస్ఐ నాగరాజు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన వ్యాపారులందరూ విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బిల్లుపై తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును మరియు ఆ ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేధించిన బిటి 3 లేదా %ఌ% ప్రత్తి విత్తనాలను సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయించినట్టుగానే సమాచారం అందితే వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.

# పాల్వంచ గోడౌన్‌లలో సన్న బియ్యాన్ని పరిశీలించిన చైర్మన్ రాయల, ఎమ్మెల్యే రాందాసు

**వైరా, మే 31, మహా:** భద్రాద్రి కోత్తగూడెం జిల్లా,పాల్వంచ లోని గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి సందర్శించారు. గోడౌన్ లో ఉన్న నిల్వలను వారు పరిశీలించారు.. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, పాఠశాలలకు,వసతి గృహాలకు సన్న బియ్యన్ని అందిస్తుంది.. బియ్యం నాణ్యత పరిశీలించి,నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు...



# నాణ్యమైన విద్యకు చిరునామా ఓం అదిత్య గాయత్రి



**కారేపల్లి, మహా:** నాణ్యమైన విద్యకు ఓం అదిత్య గాయత్రి స్కూల్ చిరునామాగా నిలుస్తుందని సింగరేణి తాజా మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ అన్నారు. తిమ్మారావుపేట ఓం అదిత్య గాయత్రి స్కూల్ దశాబ్ధ ఉత్సవాల సందర్భంగా శనివారం చీమలపాడులో అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గన్న మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఓంఆదిత్య గాయత్రిలో శిక్షణ పొందిన ఎందరో విద్యార్థులు నవోదయ, సైనిక్, ఏకలవ్య మోడల్ స్కూల్, వివిధ గురుకులాలలో సీట్లు సాధించారన్నారు. పదేండ్ల కాలంలో క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అందించిన స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులను అభినం దించారు. ఈసందర్బంగా ఓ అదిత్య గాయత్రి స్కూల్‌లో శిక్షణ పొంది ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో సీట్లు సాధించిన 30 మంది విద్యార్థులకు ప్రోత్సహక బహమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి రమేష్, చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, ఉపాధ్యాయులు ప్రసాద్, హుస్సేన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజం కాంగ్రెస్‌తోనే సాధ్యం

## స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- ధరణిని బంగాళాఖాతంలో వేశాం..భూ భారతిని ప్రజల్లోకి తెచ్చాం
- పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు
- ప్రజా ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం .
- సబ్ ప్లాన్ కింద గిరిజనులకు 17,169 కోట్లు కేటాయించాం,
- గతంలో ఖర్చు చేయని 1,296 కోట్ల నిధులు క్యారీ ఫార్వర్డ్ చేశాం
- అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు ఇందిరా సౌర గిరిజన వికాసం తీసుకువచ్చాం
- 6.70 లక్షల ఎకరాలను 12,500 కోట్లు ఖర్చు చేసి సాగులోకి తీసుకువస్తాం.
- గిరిజనుల హక్కులు ఆత్మగౌరవం కాపాడేందుకే నల్లమల్ల డిక్లరేషన్ తీసుకువచ్చాము
- పాల్వంచ లో విలేకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క









**ఖమ్మం, మే 31, మహా:** టిఆర్ఎస్ పాలనలో సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఆదివాసీ నాయకులకు శిక్షణ శిబిరంలో ఆయన ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గిరిజనులకు సబ్ ప్లాన్ కింద 17,169 కోట్లు ఖర్చు చేస్తున్నాం, గతంలో మిగిలిన 1,296 కోట్ల నిధులను క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని తెలిపారు. సబ్ ప్లాన్ ద్వారా పథకాలకు నిధులు కేటాయిస్తున్న విషయాన్ని ఇంటింటికి తీసుకువెళ్లాలని శిక్షణకు హాజరైన నాయకులను కోరారు. ఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యం.. అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టాం. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అన్నారు. నివసించేందుకు ఇందిరమ్మ ఇల్లు, అనారోగ్యం పాలైతే పది లక్షల వైద్య పరిమితి కలిగిన ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు రాని వారికి రాజీవ్ యువ వికాసం వంటి స్వయం ఉపాధి పథకాలు, విదేశాల్లో చదువుకునే వారికి ఓవర్సీస్ స్కాలర్షిప్, గిరిజనులు భూములు సాగు చేసుకునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం, పంటలకు గిట్టుబాటు ధర, పామాయిల్ వంటి పంటలకు బై బ్యాక్, సన్నధాన్యానికి బోనస్.. వృద్ధులకు పెన్షన్ ఇలా ఏ ఒక్కరిని వదలకుండా సంక్షేమానికి కట్టుబడి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడానికి ఆత్మగౌరవ నినాదం, 85% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రతిఫలాలు దక్కాలని ఆలోచనతో సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారు, టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిధులు రాలేదు ఆత్మగౌరవం అంతకన్నా దక్కలేదు అని డిప్యూటీ సీఎం ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఆత్మగౌరవం, సమ సమాజం సాధ్యమని మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ను గెలిపించుకున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. జల్, జంగల్, జమీన్ , ధన్యవాదాలు భూమి వంటి ఉద్యమ



ఆకాంక్షలను చట్టాలుగా చేర్చి భూ సంస్కరణలు, కౌలుదారు చట్టం ద్వారా తెలంగాణలో ఆత్మగౌరవంతో బతికేలా గత కాంగ్రెస్ ప్రభుత్వాలు చేశాయి అన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలోని భూములను హస్తగతం చేసుకోవడం అన్యాయమని ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఎన్నికల ముందు చెప్పాం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం అని తెలిపారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులు కావాలని అడిగిన ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం రాగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నాం, సంక్షేమ విద్యార్థుల డైట్ చార్జీలు 40% కాస్మోటిక్ ఛార్జీలు 25% పెంచాం, మరమ్మతులు చేపట్టాల్సిన పాఠశాలల భవనాలకు సంబంధించి నివేదిక అడిగాం అది రాగానే సీఎం దృష్టికి తీసుకువెళ్లి విధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను చూస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకంలో గిరిజనుల కోసం వెయ్యి కోట్లు కేటాయించాం దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు 2006లో అటవీ హక్కు చట్టం కింద గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములకు కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. అడవి హక్కుల చట్టం కింద వచ్చిన భూములను సాగు చేసుకునేందుకు గిరిజనులు వెళితే మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టిన చరిత్ర గత పాలకులది అని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో గిరిజనుల ఆధీనంలో ఉన్న 6.70 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ పథకం ద్వారా గిరిజనులకు ఉచితంగా పంపుసెట్లు, సోలార్ విద్యుత్తు, సాగు చేసుకునేందుకు అవకాడో పామాయిల్ లాంటి మొక్కలను ఉచితంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన పట్టాలతో పాటు ఆత్మగౌరవంతో బతకడానికి గిరిజనులకు నిధులు కేటాయించాము నల్లమల డిక్లరేషన్తో పనులు మొదలు పెట్టామని తెలిపారు. తాను డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ను అసెంబ్లీలో ఆమోదింప చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం ఇందుకుగాను ప్రభుత్వం 13,500 కోట్లు వెచ్చిస్తుందని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకంతో తిరిగిన కుటుంబాలు నూటికి నూరు శాతం లబ్ధి పొందుతున్నాయని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను నాయకులు ఇంటింటికి తీసుకువెళ్లాలి, అర్హులైన వారితో దరఖాస్తులు చేయించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రతి ఇంట్లో ఏ ఏ పథకాలు అందుతున్నాయి, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుంది, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, యువ వికాసం వంటి పథకాలకు సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని రూపొందిస్తున్నాం, ఈ వివరాలను ఇంటింటికి చేరుస్తాం, పార్టీ నాయకులు ఈ సమాచారాన్ని ఉపయోగించుకొని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం కోరారు.

మహా పత్రిక
ANN తెలుగు



# రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, మే 31,మహా:** రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎల్.ఎస్. పాయింట్ల నుంచి రేషన్ షాపులకు, విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు, గురుకులాలకు సకాలంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలని, రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు



**మే , మహా:** పేదలకు నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలనిఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ పేర్కొన్నారు వైరా లయన్స్ క్లబ్ 19 సంవత్సరాలుగా ఎంతో మంది నిరుపేదల కోసం కృషి చేస్తూ జిల్లాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో మన్ననలు పొందుతూ సేవలు అందిస్తుందని అన్నారు . స్థానిక దత్త సాయి కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసి మురళీకృష్ణ మాట్లాడుతూ నిరుపేదలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యంగా పెట్టుకుందని తద్వారా ఎంతో మంది దారిద్య దిగున ఉన్న ప్రజలు లయన్స్ సేవలు పొందుతున్నారని అన్నారు అదేవిధంగా లయన్స్ క్లబ్ నిరుపేదల అభివృద్ధి ధ్యేయంగా జిల్లాలో క్లబ్బులు పనిచేస్తున్నాయని అన్నారు 11 నెలల కాలంలో వైరా లయన్స్ క్లబ్ 130 పైగా సేవా కార్యక్రమాలు చేసి జిల్లాలో ముందంజలో ఉందన్నారు ప్రతి ఒక్కరు తన సంపాదనలో కొంత మొత్తాన్ని పేదలకు సేవ చేసేందుకు ఉపయోగించాలి అన్నారు నిరుపేదలకు వృద్ధులకు లయన్స్ క్లబ్ విశిష్ట సేవలు అందిస్తుందని కంటి ఆసుపత్రి ద్వారా అనేకమందికి నిరుపేదలకు రాయితీతో కూడిన ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు అంతేకాకుండా సమాజం అట్టడుగు వర్గాల వారిని గుర్తించి అడక్కుండానే సాయం చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు వైరా లోని రెండు క్లబ్బులు కూడా సేవలు అందించడంలో సభ్యులు ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు జోన్ చైర్మన్ ఎలెక్ట్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు మాదినేని సునీత వై బుచ్చి రామారావు నూకల ప్రసాదరావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ సభ్యులు ఏపూరి రాజారావు చెరుకూరి శ్రీనివాస్ రావు కట్ల సురేష్ మిట్టపల్లి సత్యంబాబు రాయపూడి వెంకటేష్ కొల్లా రాంబాబు పిచ్చిరెడ్డి సంగిశెట్టి వెంకటేశ్వర్లు గద్దె నీరజ తదితరులు పాల్గొన్నారు

# తల్లాడ మండలం బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాయల రమేష్



**తల్లాడ, మే, 31,( మహా):** తల్లాడ మండలం నుండి బిజెపి ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన రాయల రమేష్ చౌదరి మాట్లాడుతూ బిజెపి జిల్లా నాయకులకు మండలం బిజెపి నాయకులకు కార్యకర్తలకు నమస్కారం తెలియజేస్తూ బిజెపి పార్టీ ఇచ్చిన పదవికి గౌరవిస్తూ గ్రామ పట్టణాల్లోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మండల కార్యక్రమాలు గాని బిజెపి నాయకులతో కలిసి మెలిసి ఉంటానని ప్రజా సమస్యలపై పోరాడుతానని నా పదవికి న్యాయం చేస్తానని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మండల ప్రజలకుహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ బిజెపి పార్టీని విజయప్రధంగా ముందుకు తీసుకెళ్లాలని మండల అధ్యక్షులు వారు చల్లనాగులు ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేసి అనేకమంది కార్యకర్తలుగా మార్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలి

## సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలల మూసివేత సరికాదు



**టేకులపల్లి - మహా :** తెలంగాణ విద్యాశాఖ పాఠశాలల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం అనే నమ్మకం కలిగించడం ద్వారా బడిబాటలో విద్యార్థుల నమోదు పెంచాలని ఒకవైపు చెపుతూనే మరొకవైపు విద్యాశాఖ శు క్రవారం నాడు విడుదల చేసిన 1267/SER-III 1/2024 ఉత్తర్వుల ప్రకారం పాఠశాలల పున ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని ఆశాస్త్రీయంగా నిబంధనలు రూపొందించడాన్ని టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ,ఉత్తర్వులు పాఠశాలల మూసివేతకు దారితీస్తున్నాయని,వెంటనే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్,విద్యాశాఖను డిమాండ్ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రాథమిక పాఠశాలలో 10లోపు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ,60 లోపు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ,90లోపు విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలని నిబంధన పెట్టారు.ఇట్లాంటి అసంబద్ధమైన నిబంధన వల్ల తల్లిదండ్రులు ఏ నమ్మకంతో తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలలో నమోదు చేస్తారో ప్రభుత్వమే ఆలోచించాలన్నారు.ఇట్లాంటి నిబంధనల వల్ల ప్రాథమిక పాఠశాలలు మూసివేతకు లోనవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత సంవత్సరం నమోదైన విద్యార్థుల సంఖ్యతో పాఠశాలల ప్రారంభంలోపే సర్దుబాటు చేయడం వల్ల పాఠశాలలకు నష్టం జరుగుతుందన్నారు.బడిబాట అనంతరం జూన్ 30వ తేదీ నాటికి నమోదైన విద్యార్థుల సంఖ్యతో సర్దుబాటు చేసేలా ఉత్తర్వులు సరిచేయాలని,ప్రాథమిక పాఠశాలలో కనీసం 20 లోపు పిల్లలకు ఇద్దరు ఉపాధ్యాయులు,40 లోపు పిల్లల వరకు ముగ్గురు ఉపాధ్యాయులు,60 మంది పిల్లల వరకు నలుగురు ఉపాధ్యాయులు,60 మంది పైగా ఉన్న పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండేలా ఉత్తర్వులు సవరణ చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులు బాధ్యతగా బడిబాటను విజయవంతం చేసేలా టీపీటీఎఫ్ సహకరిస్తుందని, ప్రత్యేక్షంగా పాల్గొంటుందని తెలిపారు.



# ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే

## ఖమ్మం ఏఎంసీ ఛైర్మన్ యర్రగర్ల హనుమంతరావు

**ఖమ్మం, మే 31,మహా:** సమాజంలో ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే ఉంటుంది అని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలో గల కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో గల ఏసీ హాల్ లో ఖమ్మం నటరాజ నృత్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలో భాగంగా వేసవి కాలం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం కన్యక పరమేశ్వరి దేవాలయం ఛైర్మన్ మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు. నాట్యం అనేది శరీర కదలికలను వ్యక్త పరిచే ఒక కళారూపం అని తెలిపారు. ఇది సంగీతం లయ, కదలికల ద్వారా ఒక కథను చెబుతుంది అని తెలిపారు. ఒక భావాన్ని సృష్టిస్తుంది. నాట్యం వివిధ రకాలైన నృత్యాలు, నృత్తాలు, నాట్యాలను కలిగి ఉంటుంది అని తెలిపారు. ఇవి సాంప్రదాయం, సంస్కృతి, వ్యక్తి గత శైలి ద్వారా వర్గీకరించ బడతాయి అని, నాట్యం రకాలు నృత్యం శరీర కదలికలు ద్వారా భావాలను వ్యక్తీకరించడం, ఇది లయ బద్ధమైన సంగీతం కదలికల ద్వారా భావాలను వ్యక్తం చేస్తుంది అని తెలిపారు. నృత్యం అంటే లయ బద్ధమైన కదలికను కలిగి ఉండటం ఇది నృత్యం కంటే ఎక్కువ సాంకేతికతను కలిగి ఉంటుంది అని చెప్పారు. నాట్యం, నాటకం కథను చెప్పడానికి శరీర కదలికలను ఉపయోగించడం ఇది ఒక నిర్దిష్టమైన కథను చెప్పడానికి భావాన్ని సృష్టించడానికి కదలికలను ఉపయోగిస్తుంది అని హనుమంతరావు వివరించారు. డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదాబాబు మాట్లాడుతూ భారతీయ నాట్యం ఇది దక్షిణ భారతదేశానికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది సంస్కృతి మతం మోటాలజీ ను ప్రతి బింబిస్తుంది అని చెప్పారు. కూచిపూడి ఇది తెలుగు జాతికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది లయబద్ధమైన కదలికలు భంగిమల ద్వారా భాషాలను వ్యక్తి కరిచడానికి ఉపయోగించ బడుతుంది అని తెలిపారు. అనంతరం అతిథులచే నాట్యం కళా శిక్షణ పొందిన చిన్నారులకు మెమోంటో, షీల్డ్, సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకులు గురువు ఎస్ మాధవరావు, సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు యెగినాటి, ప్రముఖ వైద్యులు శోభా దేవి, అస్టిసెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనకవల్లి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రెంటాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్యం, కటక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# పొగాకు మానవ జీవితానికి ప్రమాదం

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**టేకులపల్లి - మహా :** సులానగర్ పీహెచ్సీ లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ. ముత్యాలపాడు క్రాస్ రోడ్ గ్రామంలో ఈ సందర్భంగా వైద్యాధికారి కందుల దినేష్ మాట్లాడుతూ...పొగాకు కంపెనీలు వాటి ఉత్పత్తుల అమ్మకాల పెరుగుదలకు అందమైన రంగులతో కూడిన ప్యాకింగ్ లు తయారుచేసి ప్రజల్ని ఆకర్షించే విధంగా మార్కెట్ లో అందుబాటులో ఉంచుతున్నాయని ఈ అందమైన పొగాకు ఉత్పత్తుల ప్యాకింగ్ వెనక ఉన్న కంపెనీల ఉద్దేశాల్ని ప్రజలకి తెలపడానికి పొగాకు – మెరిసే ఉత్పత్తులు – చీకటి ఉద్దేశాలు అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పొగాకు వాడకానికి వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్య సిబ్బందిని ఉద్దేశించి అన్నారు బీడీ చుట్ట సిగరెట్ అంబర్ గుట్కా ఖైని జర్దాపాన్ మొదలైన పొగాకు ఉత్పత్తులను ఏ విధంగా తీసుకున్నా ఊపిరితిత్తుల క్యాన్సర్ స్వర పేటిక క్యాన్సర్ నోటి క్యాన్సర్ ప్రేగుల క్యాన్సర్ కిడ్నీ గర్భసంచి క్యాన్సర్ వంటి రకరకాల క్యాన్సర్లతో పాటు బ్రెయిన్ స్ట్రోక్ ఎముకలు బలహీనమవడం నోరు తెరుచుకోక లేకపోవడం నోటిలో మచ్చలు పుండ్లు రక్త నాళికల్లో పూడికలు రావడం రక్తం చిక్కబడడం రక్తనాళాలు




కుంచించుకపోవడం తద్వారా గుండెపోటు సంతానం కలగకపోవడం వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని కాబట్టి ఈ పోగాకు మహమ్మారికి బానిసలు అయిన వారికి పోగాకు వాడకం వల్ల వచ్చే ప్రమాదాలను వివరించి పొగాకు ఉత్పత్తుల వాడకానికి దూరం చేసి ఆరోగ్యకరమైన జీవితం గడిపేటట్లు చేయాలని కోరారు అలాగే బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ నాగు బండి వెంకటేశ్వర్లు గుజ్జ విజయ కౌసల్య సింగ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు అమూల్య ఇంద్రజ హారిక శైలజ ధరణి ఏఎన్ఎంలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తో కలిసి పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా నకిలీ విత్తనాలు రైతులకు విక్రయించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని ప్రతి విత్తన షాపు తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు టేకులపల్లి సొసైటీ తనిఖీ చేశారు ప్రతిషాపు ముందు ధరలు పట్టిక స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని రైతులకు ఇచ్చే పిల్లలలో విత్తన తయారీ డేటు స్పీడు అండ్ స్పష్టంగా రాయాలని తేదీ స్పష్టంగా చేయాలని అన్నారు





# బండారు లక్ష్మికు నివాళ్లు అర్పించిన నాయకులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం తోడితలగూడెం కాంగ్రెస్ నాయకులు బండారు నాగేశ్వరరావు, మోహనరావు మాతృమూర్తి బండారులక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఆమె సంస్మరణ కార్యక్రమంలో శనివారం జరిగింది. ఈకార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు హాజరై బండారు లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుఆర్పించారు. లక్ష్మి కుమారులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కారేపల్లి సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, కడారి ఉపేందర్, బబ్బల ఉపేందర్, భూక్యా సక్రియ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

**నేలకొండపల్లి, మే 31 మహా:** మండలం లోని చెరువుమాధారం గ్రామంలో విద్యుత్ షాక్తో పాడి గేదె మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నెలకుర్తి శేఖర్రెడ్డి అనే రైతు కు చెందిన పాడి గేదె రోజు మాదిరిగానే పొలాల వైపు శనివారం మేతకు తీసుకెళ్లారు. పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు చెందిన వైర్ ప్రమాదవశాత్తు పాడి గేదె కు తలగటంతో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. గేదె దాదాపు రూ. 70 వేల కు పైగా ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నారు. ప్రభుత్వం విచారించి న్యాయం చేయాలని రైతు కోరారు.



# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, మే -31, మహా:** భూ భారతి చట్టం క్రింద ప్రజల నుంచి వచ్చే భూసమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి, బోనకల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి మండలానికి తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందం, నాయబ్ తహసిల్దార్ అధ్యక్షతన మరో బృందం ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అన్నారు. ప్రతి మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల నిర్వహణ సంబంధించి రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి భూ సమస్య దరఖాస్తుకు సంబంధించి రసీదు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అవసరమైన మేర హెల్ప్ డెస్క్, దరఖాస్తులు స్వీకరించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్.ఎస్.ఆర్, పి.ఓ.టి, భూ సేకరణ కేసులు, సరిహద్దు వివాదాలు, పార్ట్ బీ కేసులు, అసైన్మెంట్ భూములకు సంబంధించిన వివాదాలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. జూన్ 1 నాటికి ప్రతి మండలంలో అవసరమైన మేర దరఖాస్తులను ప్రింట్ తీసి పెట్టుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తును తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలు స్పష్టంగా తెలియజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం, నిబంధనల మేరకు పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.




# అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, మే 31 (మహా):** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈరోజు పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్ఐలు,ముగ్గురు ఏఎస్సైలు ఒక హెడ్ కానిస్టేబుల్ ను ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హేమచంద్రాపురం లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సెల్వ రాజు, కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న మస్తాన్ రావు, అశ్వారావుపేట పేట పోలీస్ స్టేషన్ నందు ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్లు,కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఎస్తేరు రాణి, బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న నారాయణరావు మరియు చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న మధుసూదన్ రావులు శనివారం పదవి విరమణ చేసారు. పదవి విరమణ చేసిన ఈ ఆరుగురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సుమారు 40 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సరిత




**భద్రాద్రి కొత్తగూడెం, మే 31 (మహా):** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ పోలీసు వారి చేత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు వాడకంతో రోగాల బారిన పడుతున్నారని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. పొగాకు, సిగరెట్, ఆల్కహాల్ వినియోగం వలన గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వస్తుందని మరియు మనిషి బలహీన పడిపోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, పి.పి పివిడి లక్ష్మి, స్పెషల్ పి. పి. వి. నాగిరెడ్డి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పాల్గొన్నారు.

# ముగిసిన మహిళా మత్స్యకారుల శిక్షణా తరగతులు




**కూసుమంచి, మే31, మహా:** పాలేరు మత్స్య పరిశోధన స్థానం, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కార మహిళలకు జరుగుతున్న " విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప, రొయ్యల పచ్చడి తయారీ విధానము " అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్, ఖమ్మం జిల్లాల (06 జిల్లాలు) నుంచి 30 మంది మత్స్య కార మహిళలు హాజరైనారు. శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ టి. నీరజ అసోసియేట్ డీన్, కాలేజ్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ, నర్సాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ.... ఈ చేపల విలువ ఆధారిత ఉత్పత్తులకు ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా డిమాండ్ ఉందని కావున మన తెలంగాణ మత్స్యకార మహిళలందరూ ఇక్కడ నేర్చుకున్న ప్రతి ఒక్క అంశాన్ని ఆచరణలో పెట్టి ఈ రంగంలో వ్యాపార మహిళలుగా ముందుకు సాగాలని కోరారు. అదేవిధంగా చేపలు మరియు రొయ్యల పచ్చళ్ళ తయారీలో ఉపయోగించే వివిధ రకాల ముడి పదార్థాలను గురించి వివరిస్తూ క్షేత్రస్థాయిలో మత్స్యకార మహిళల చేత నెల్లూరు చేపల పులుసు మరియు చేపల ఫ్రై మొదలగు విలువ ఆధారిత ఉత్పత్తులను వారి స్వహస్తాలతో తయారు చేయించి చూపారు. బి. రవీందర్, మత్స్య శాస్త్రవేత్త మత్స్య పరిశోధన స్థానం పాలేరులో గల చేపల విత్తన ఉత్పత్తి కేంద్రం, సమీకృత కోళ్ళ – చేపల పెంపకం, బయోఫ్లాక్ టెక్నాలజీ, వరి, చేపల పెంపకం, ఆక్వా ఫోనిక్స్, రంగు చేపల ఉత్పత్తి గురించి తెలంగాణ మత్స్యకార మహిళలకు క్షేత్రస్థాయిలో క్లుప్తంగా వివరించారు. చివరిగా ప్రశంస పత్రాలను తెలంగాణ మత్స్యకార మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిగ నాగరాజు, టి. భార్గవి మరియు కే. అరుణ్ (యంగ్ ప్రొఫెషనల్స్ – II) మొదలగువారు పాల్గొన్నారు.



# వైభవంగా ముగిసిన ప్రతిష్ట మహోత్సవం

**నేలకొండపల్లి, మే 31 మహా:** మండలం లోని రాయగూడెం గ్రామంలో నాభిశిల బొడ్రాయి పున ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా ముగిసింది. గత నెల 29, 30, 31తేది లలో ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం ముగింపు సందర్భంగా బొడ్రాయికు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. యాగశాల వద్ద హోమంను నిర్వహించారు. ప్రతిష్టను తిలకించేం దుకు బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీరెహమాన్, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య, గ్రామ పెద్దలు బోయిన వేణు, నంబూరి సత్యానా రాయణ, తీగ రమణయ్య, బోయిన నరసింహారావు, వెన్నబోయిన శ్రీను, దేగల రోశయ్య, బోయిన బలరాం, నంబూరు నరేష్, గొడుగు చంద్రయ్య, తీగ వెంకట్రామయ్య, లక్క నరసింహారావు పాల్గొన్నారు.

## బండారు లక్ష్మికి నివాళ్లు అర్పించిన వైరా ఎమ్మెల్యే

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం తోడితలగూడెంలో జరిగిన బండారు లక్ష్మి సంస్మరణ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లు హాజరైనారు. లక్ష్మి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఆమె కుమారులు బండారు నాగేశ్వరరావు, బండారు మోహనరావు పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, జెర్రిపోతుల అంజని, న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



## భూ భారతిపై 3నుండి సదస్సులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలో 3వతేది నుండి 18వ తేది వరకు భూ భారతిపై అన్ని గ్రామ పంచాయతీలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ సంపత్ కుమార్, డిప్యూటీతహసీల్దార్ కృష్ణయ్య నేతృత్వంలో రెండు టీమ్‌లుగా ఏర్పడి 3వ తేదిన సింగరేణి, విశ్వనాథపల్లి,గిద్దవారిగూడెం, వెంకిట్యాతండా, 4వ తేదిన విశ్వనాథపల్లి, భజ్యాతండా, కోమట్లగూడెం, కొమ్ముగూడెం, 5వతేదిన గాదెపాడు, మాణిక్యారం, సూర్యతండా, అప్పాయిగూడెం, 6వతేదిన పేరుపల్లి, రావోజీతండా, మొట్లగూడెం, ఎర్రబోడు, 9వ తేదిన గుంపెళ్లగూడెం, కొత్తతండా, చీమలపాడు, నానునగర్‌తండా, 10వతేదిన మాదారం, మంగళితండా, గేటురేలకాయలపల్లి,బోటితండా, 11వ తేదిన కొత్తకమలాపురం, పాతకమలాపురం, జైత్రాంతండా, రేలకాయలపల్లి లలో సదస్సులు నిర్వహిస్తామన్నారు. 12వ తేదిన గేటుకారేపల్లి, గంగారంతండా, పాటిమీదుగుంపు, బాజుమల్లాయిగూడెం, 13వతేదిన దుబ్బతండా, రేగులగూడెం, తొడితలగూడెం, టేకులగూడెం, 16వతేదిన చిన్నమడెంపల్లి, సీతారాంపురం, 17న పోలంపల్లి, ఉసిరికాయలపల్లి, 18న భాగ్యనగర్‌తండా, గుట్టకిందగుంపు జరపతలపెట్టినట్లు తెలిపారు. రైతులు ఈ సదస్సులో తమ సమస్యలపై దరఖాస్తులు ఇస్తే వాటిని పరిశీలించి చర్యలు చేపట్టటం జరుగుతుందన్నారు.



## ఎంపీ వద్దిరాజు సన్నిహితుడు యాదగిరి కొడుకు స్వర్గీయ అశోక్‌కు ఘన నివాళులు

**ఖమ్మం, మే 31, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన సత్తూరి యాదగిరి పెద్ద కుమారుడు అశోక్ చిత్రపటానికి పూలుమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అశోక్ అస్వస్థతకు గురై మే నెల 21వ తేదీ బుధవారం మృతి చెందిగా, శనివారం అశోక్ దశదిన కర్మ కార్యక్రమం ఇనుగుర్తిలో జరిగింది. ఈ కార్యానికి ఎంపీ వద్దిరాజు తన అన్నలు కిషన్, దేవేందర్, సన్నిహితులు మర్రి రంగారావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అశోక్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన తల్లిదండ్రులు యాదగిరి, సుజాత, భార్య, పిల్లలను ఎంపీ రవిచంద్ర తన సోదరులతో కలిసి ఓదార్చారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

